క్లుప్తంగా

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు

పెనుకొండ: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని మంత్రి ఉషశ్రీచరణ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని మంత్రి కార్యాలయంలో శుక్రవారం రాత్రి పరిగి మండలం బీచిగానిపల్లి గ్రామానికి చెందిన బీచిగానిపల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో 15 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. మంత్రి వారికి కండువాలు వేసి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ కోసం కష్టపడే వారికి అండగా ఉంటామని తెలిపారు.

ఘనంగా అభయాంజనేయ స్వామి ఉట్ల పరుష



ఉట్లమాను ఎక్కుతున్న తిమ్మారెడ్డిపల్లి యువకులు

చిలమత్తూరు: తిమ్మారెడ్డిపల్లి పొలిమేరల్లో వెలసిన అభయాంజనేయస్వామి ఆలయం వద్ద శుక్రవారం ఉట్ల పరుస ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు కుమారస్వామిరెడ్డి, గంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఉదయం నుంచే పెద్ద ఎత్తున భక్తులు ఆంజనేయ స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం యువకులు ఉట్లమాను ఎక్కేందుకు పోటీపడ్డారు. ఇదిలా ఉండగా శ్రీపీఠం పీఠాధిపతి పరిపూర్ణానందస్వామి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించి భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. రాత్రి హరికథ ఏర్పాటు చేశారు.

వైఎస్సార్‌సీపీతోనే పేదలకు న్యాయం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు నాగేంద్ర

రొళ్ల: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో నిరుపేదలకు న్యాయం జరుగుతోందని జేసీఎస్ బూత్ ఏసీ ఇన్‌చార్జ్ నాగేంద్ర అన్నారు. శుక్రవారం మండలంలోని మల్లినమడుగు సచివాలయం ఆవరణలో 'మేము సిద్ధం- మా బూతు సిద్ధం' కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు తదితరులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు ప్రతి కార్యకర్తా సైనికుల్లా పని చేసి మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకుందామన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్లు నాగేంద్ర, లోకేష్, బీజీ హళ్లి, మల్లినమడుగు సర్పంచులు సదాశివప్ప, శారదమ్మ, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంతోష్, కాకి సర్పంచ్ రాజు, నాయకులు యంజారప్ప, నాగరాజు, తిమ్మారెడ్డి, దేవరాజు పాల్గొన్నారు.

రూ.28.62 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ

మడకశిర: నియోజకవర్గంలో గత ఏడాది ఖరీఫ్‌లో పంటల సాగు చేసి నష్ట పోయిన రైతులకు రూ.28.62 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఏడీఏ కృష్ణమీనన్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సొమ్మును ఆయా రైతుల ఖాతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బటన్ నొక్కి జమ చేశారన్నారు.నియోజకవర్గంలో 47,505 మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరైందన్నారు.అగళి మండలంలో 9,023 మంది రైతులకు రూ.4.33 కోట్లు, అమరాపురం మండలంలో 7,066 మంది రైతులకు రూ.5.84 కోట్లు, గుడిబండ మండలంలో 11,484 మంది రైతులకు రూ.6.55 కోట్లు, మడకశిర మండలంలో 9,145 మంది రైతులకు రూ.5.75 కోట్లు, రొళ్ల మండలంలో 10,787 మంది రైతులకు రూ.6.13 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరైందన్నారు.

కేంద్ర భద్రతా దళాల కవాతు



కవాతు నిర్వహిస్తున్న భద్రతా దళం

హిందూపురం అర్బన్: పట్టణంలో శుక్రవారం సాయంత్రం కేంద్ర భద్రతా దళాలు కవాతు నిర్వహించారు. తెలుగుతల్లి విగ్రహం నుంచి గురునాథ్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, రైల్వే రోడ్డు మీదుగా కవాతు సాగింది. డీఎస్పీ కంజాక్షన్, సీఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

జగమేలు శివశంకరా..

హిందూపురం: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని శివాలయాల్లో అభిషేకాలు, పూజలు ఘనంగా జరిగాయి. త్యాగరాజనగర్‌లో ఉమానర్మదేశ్వర స్వామి ఆలయంలో శివలింగంతోపాటు ఆలయ ప్రగంణంలోని 108 లింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శివపార్వతుల ఉత్సవమూర్తులను ప్రాకారోత్సవం గావించారు. మేళాపురంలోని భవానీ శంకరఆలయంలో ఉదయం గణపతి, నవగ్రహ పూజలతోపాటు ఏకదశ రుద్రాభిషేకం, బిల్వార్చనలు చేశారు. శ్రీకంఠపురంలోని పాత శివాలయంలో శివపార్వతుల ఉత్సవమూర్తులను పల్లకీలో ఊరేగించారు. సాయంత్రం ధ్వజస్తంభం వద్ద మహిళలు దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. గాంధీ సర్కిల్‌లో పాతశివాలయం, కోట ఏరియాలోని ఈశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. రాత్రి శివపార్వతుల కళ్యాణోత్సవం చేపట్టారు. సూరప్పకట్ట వద్ద ఉన్న దక్షిణామూర్తి, సత్యనారాయణపేటలో శేషసాయిబాబా ఆలయంలో శివపార్వతుల మూర్తులను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. మోడల్‌కాలనీలోని గంగదేవి, జలకంతేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.

బసవనపల్లి శివ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున పూజలు

హిందూపురం శివారులోని బసవనపల్లి వద్ద ఉన్న భారీ శివమూర్తి విగ్రహానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి పూజలు నిర్వహించారు. అనంతరం కనుల పండువగా కళ్యాణోత్సవం చేశారు.

మహిళలను గౌరవించాలి

హిందూపురం: పట్టణంలోని సత్యనారాయణపేటలో మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మ కుమారీ ఈశ్వరీయ రాజయోగ కేంద్రం నిర్వాహకులు 88వ త్రిమూర్తి శివ జయంత్యువాలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టిఎన్.దీపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా దీపిక మాట్లాడుతూ పరమాత్మ శివుడే మహిళా శక్తిని అంగీకరించి మహోన్నతమైన స్థానాన్ని అందించారన్నారు. ఇంట్లో మహిళలను గౌరవిస్తే ఆ కుటుంబమంతా సంతోషంగా ఉంటుందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బలరాంరెడ్డి, ఆర్యవైశ్య నాయకులు జేపీకే రాము, కమిటీ బ్రహ్మకుమారీ విశ్వవిద్యాలయం నిర్వాహకులు పాల్గొన్నారు.



మడకశిర రూరల్ : ప్రత్యేక అలంకరణలో నీలకంఠేశ్వరుడు



రొద్దం రుద్రపాద ఆశ్రమంలో పాలరాతి శివపార్వతుల విగ్రహాలు



అగళి మండలం నరసంబూదిలో పూజలందుకున్న చంద్రమౌళేశ్వరుడు



హిందూపురం: ప్రత్యేక అలంకరణలో జలకంఠేశ్వరస్వామి



పెనుకొండ కాశీ విశ్వేశ్వరాలయంలో పూజలు నిర్వహిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్ దంపతులు

ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

మడకశిర/రూరల్: మహాశివరాత్రి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మడకశిర పట్టణంలోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. చంద్రమౌళేశ్వర, భోగిరామేశ్వర,వీరభద్రస్వామి,కొండపై వెలసిన రామలింగేశ్వర, స్వయం భువనేశ్వర,నగరేశ్వర,ఓంకారేశ్వర,దత్త బాణలింగేశ్వర, మల్లికార్జునస్వామి,నందీశ్వర స్వామి తదితర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు. భక్తరపల్లి లక్ష్మీనరసింహస్వామి, జిల్లేడుగుంట ఆంజనేయస్వామి, నీలకంఠేశ్వర స్వామి, లక్ష్మీనిడిమామిడమ్మ, చౌడేశ్వరీదేవి, చందకచెర్లు ఆంజనేయస్వామి, వీరకేతమ్మ తదితర ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు.

రొళ్ల: మండలంలోని టీడీ పల్లి సిద్ధేశ్వరస్వామి, కాకి మల్లేశ్వరస్వామి, ఎం.రాయాపురం చంద్రమౌళేశ్వరస్వామి, రొళ్లకొండ ఈశ్వర, కొడగార్లగుట్ట, కె.బ్యాడిగెర బసవేశ్వరస్వామి, రత్నగిరి కాళికాంభ కమటేశ్వరస్వామి, చన్నమల్లికార్జునస్వామి, సిద్దేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ: పీసీగిరి సమీపంలో ఉన్న దక్షిణ కాశి విరుపాక్షేశ్వర స్వామికి మహాశివ రాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అగళి: నరసంబుదిలో ఉన్న చంద్రమౌళేశ్వర ఆశ్రమంలో చంద్రమౌళేశ్వర స్వామి, మధూడిలో మల్లేశ్వర స్వామి,అగళిలోని శంకరేశ్వర స్వామి, ఆలూడిలో శివాలయంలో తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అమరాపురం: తమ్మడేపల్లి, విరుపసముద్రం, వలస, హాలుకూరు, అమరాపురం, పుల్లీకుంట, హేమావతి ఆలయాల్లో శుక్రవారం పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

పావగడ: కామనదుర్గం కొండపై ఉన్న రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ప్రధాన అర్చకుడు శివకుమార్ రామలింగేశ్వర స్వామికి ఘనంగా పూజలు నిర్వహించారు. అలాగే నలిగానహళ్లిలోని నంజుడేశ్వర స్వామి, పట్టణంలోని పురాతన మైన సిద్ధరామేశ్వర స్వామి, దళవాయిబావి వీధి లోని శివాలయాలలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కల్యాణం...కమనీయం

లేపాక్షి: లేపాక్షిలో మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం శివపార్వతుల కల్యాణోత్సవం కమనీయంగా జరిగింది. ఆలయ చైర్మన్ కరణం రమానందన్, ఈఓ నరసింహమూర్తి పర్యవేక్షణలో వేదపండితులు శివపార్వతులకు విశేషంగా పూజలు నిర్వహించి శాస్త్రోక్తంగా వివాహం జరిపించారు. శివపార్వతుల కల్యాణం విశిష్టతను ఆగమికులు సునీల్‌శర్మ భక్తులకు వివరించారు. అంతకుమందు ఆలయంలో అభిషేకార్చనలు, దీపోత్సవం, రుద్రహోమము, వృషభ వాహనోత్సవం చేపట్టారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని మండలంలోని వివిధ శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రొద్దం: మండల వ్యాప్తంగా శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శుక్రవారం ఉయదం నుంచే వివిధ పూజలు చేపట్టారు. రొద్దం పెన్నానది ఒడ్డున వెలసిన పూరాతన రుద్రపాద ఆశ్రమంలో శివపార్వుతులను ప్రత్యేక అలంకరించి, పూజలు చేపట్టారు. జాగరణకు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

గోరంట్ల: మహాశివరాత్రి పర్వదిన జాగరణ కోసం స్థానిక మాధవరాయ దేవాలయ ప్రాంగణంలో శివుడి ఉత్సవ విగ్రహాన్ని ఓం శాంతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అలాగే శైవక్షేత్రాల వివరాలతో ఎగ్జిబిషన్ సైతం ఏర్పాటు చేశారు.

పూజల్లో పాల్గొన్న మంత్రి

పెనుకొండ రూరల్: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని భోగసముద్రం, చెరువు వద్ద కొలువైన మహాధ్యాన యోగేశ్వర మూర్తి శివుడిని ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. మంత్రి ఉషశ్రీ చరణ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. బీజేవీపీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

పెనుకొండ/పెనుకొండ రూరల్: పురాతన కాశీ విశ్వేశ్వరాలయం, ఐముక్తేశ్వరాలయం, నగరేశ్వరాలయంలో శుక్రవారం శివరాత్రి సందడి నెలకొంది. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు చేశారు. అంతకు ముందు ఆలయాలను విద్యుత్‌దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు శివరాత్రి జాగరణ చేసి, భజనలు చేశారు. హరిపురం, గుట్టూరు, గొందిపల్లి, శ్రీ కైలాసం, అడదాకులపల్లి, నాగులూరు, మురువపల్లి గ్రామాల్లోని శివాలయాల్లో పూజలు చేపట్టారు. కురువాండ్లపల్లిలో శివుడి చిత్రపటాన్ని ఉరేగించారు. వైస్ ఎంపీపీ రామాంజనేయులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

శివపార్వతుల రథోత్సవం

గోరంట్ల: శివరాత్రిని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి గోరంట్లలో శివమాలధారులు, సోమనాథ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శివపార్వతుల రథోత్సవం నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన కళాకారులు పలు సంస్కతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.

సోమందేపల్లి: మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని శివాలయాల్లో శుక్రవారం మండల వ్యాప్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలకు భక్తులు పోటెత్తారు. శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి.



శివలింగానికి నమస్కరిస్తున్న టీఎన్ దీపిక



లేపాక్షి ఆలయంలో కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు



సోమందేపల్లి శివాలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు



హరిపురం శివాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న భక్తులు



పెనుకొండ: కాశీ విశ్వేశ్వరాలయంలో భక్తుల సందడి



హిందూపురం త్యాగరాజనగర్‌లో శివపార్వతులను పల్లకీలో ఊరేగిస్తున్న దృశ్యం

నేడు ఉచిత వైద్య శిబిరం

పెనుకొండ: పట్టణంలోని బాబయ్య దర్గా పీఠాధిపతి తాజ్‌బాబా ఇంటి సమీపంలోని చందన్‌మహల్ వద్ద శనివారం ఉచిత గుండె, కిడ్నీ, న్యూరోకు సంబంధించి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి కుమారుడు నజర్ హుస్సేని శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. బెంగళూరుకు చెందిన సప్తగిరి హాస్పిటల్ వైద్యులు ఉచితంగా వైద్య పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ శిబిరం కొనసాగుతుందన్నారు.

సిద్ధేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



సిద్ధేశ్వరస్వామికి పూజలు చేయిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి



అగ్నిగుండ మహోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఎస్పీ షేక్ బాజిజాన్ సైదా

అమరాపురం: మండలంలోని హేమావతిలో సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి శుక్రవారం ఉదయం స్వామి కి ప్రత్యేకంగా అభిషేకం, పూజలను నిర్వహించారు. ఆయనకు ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ, అర్చకులు ఘన స్వాగతం పలికారు. రాత్రి అఖండ భజనలు, జాగారణ కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ కమిటీ వారు వచ్చిన భక్తులకు ప్రసాద వినియోగం చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ క్రిష్ణమూర్తి, జేసీఎస్ మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: హేమావతిలోని సిద్ధేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పకడ్బందీగా నిర్వహిస్తామని పెనుగొండ డీఎస్పీ షేక్ బాజిజాన్ సైదా తెలిపారు. శుక్రవారం మొదటి రోజు జరిగిన బ్రహ్మోత్సవాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆదివారం నిర్వహించే అగ్నిగుండ మహోత్సవానికి వచ్చే భక్తుల సౌకర్యాలపై చర్చించారు. ఆదివారం తెల్లవారు జామున నుంచి వేలాదిగా భక్తులు తరలివస్తారని, వారికి తాగునీరు, ప్రసాదం తదితర వాటిని ఎక్కడ ఏర్పాటు చేస్తారు? బందోబస్తు తదితర వాటిపై సీఐ,ఎస్ఐకి దిశా నిర్దేశం చేశారు. అనంతరం స్వామిని దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ తిప్పేస్వామి, ఎంపీపీ ఈరన్న, ఆలయ కమిటీ చైర్మన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జగన్ ప్రభంజనంలో టీడీపీ కొట్టుకుపోవడం ఖాయం



మట్లాడుతున్న ఈరలక్కప్ప

మడకశిర: వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్ ప్రభంజనంలో టీడీపీ కొట్టుకుపోవడం ఖాయమని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప అన్నారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఓటమి భయంతోనే చంద్రబాబు పొత్తులు పెట్టుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న చంద్రబాబు, లోకేష్ సభలు అట్టర్ ప్లాఫ్ అవుతున్నాయన్నారు మడకశిరలో జరిగిన లోకేష్ శంఖారావం సభ కూడా జనం లేక వెలవెల బోయిందన్నారు. జనం వైఎస్సార్‌సీపీ వైపే ఉన్నారన్నారు. చంద్రబాబు, లోకేష్ ప్రసంగాలు ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయన్నారు. రెచ్చగొట్టే ప్రసంగాలను మానుకోవాలని ఆయన కోరారు. చంద్రబాబు 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా ఉన్నా ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. చంద్రబాబు హయాంలో చెప్పుకోవడానికి ఒక పథకం కూడా లేదని విమర్శించారు. వైఎస్ జగన్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. వైఎస్సార్‌సీపీ పొత్తు ప్రజలతోనే ఉంటుందన్నారు.ప్రతి పక్ష పార్టీలన్నీ ఏకమైనా వైఎస్ జగన్ విజయాన్ని ఆపడం సాధ్యం కాదన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి



పథకాల లబ్ధిని వివరిస్తున్న మంత్రి ఉషశ్రీ చరణ్

పెనుకొండ రూరల్: రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మేలు చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి, పెనుకొండ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ కోరారు. శుక్రవారం పట్టణంలోని 4వ వార్డులోని కొత్తపేట, అంబేడ్కర్ సర్కిల్, దర్గాపేట ఏరియాల్లో ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా ప్రతి ఇంటికీ పథకాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న రహదారుల నిర్మాణ పనులను ప్రభుత్వం చేపట్టిందన్నారు. అభివృద్ధి సంక్షేమం గురించి ఆలోచించే వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపాలన్నారు. చైర్మన్ ఉమర్ ఫరూఖ్, కౌన్సిలర్లు తయ్యూబ్, సద్దాం, వైశాలి జయశంకర్‌రెడ్డి, శేషాద్రి, సుధాకర్ రెడ్డి, పట్టణ కన్వీనర్ నరసింహలు, నాయకులు కొండలరాయుడు, బాబా, వహీద్, ఇర్ఫాన్, రామాంజనేయులు, మారుతి తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ: పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని మంత్రి ఉషశ్రీచరణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని 4వ వార్డులోని కమాన్‌వీధి, గణేస్ టాకీస్ ఏరియాలో కౌన్సిలర్ తయూబ్ కలిసి ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ కరపత్రాలను అందజేస్తూ.. పథకాల లబ్ధిని వివరించారు. పేదలు ఎల్లవేళలా సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామన్నారు. బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే డబ్బులు జమ చేస్తున్నారన్నారు. గతంలో చంద్రబాబు అధికారంలోకి వచ్చి ప్రజలను నిలువునా మోసం చేసారని మండిపడ్డారు. మరోసారి ఆయనకు ఓటు వేస్తే సంక్షేమ పథకాలకు పాతర వేస్తారన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బోయ సునీల్, కన్వీనర్లు బోయ నరసింహ, కౌన్సిలర్లు రఘునాథరెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ నేమతుల్లా, ముహీబా, ఫరీద్, బోయబాబు, గణేష్, మురళి,శ్రీరాములు, యాసిన్, రాము, నాయుడు, సిక్బతుల్లా పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం



ఉపాధ్యాయినులను సన్మానించిన దృశ్యం

పెనుకొండ: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నాగరాజు పేర్కొన్నారు. పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు పురుషులతో సమానంగా ఎదగాలనానరు. ఉన్నత చదువుల ద్వారానే మహిళలు ఉన్నత స్థానాలకు చేరడానికి అవకాశం ఉంటుందన్నారు. సావిత్రీబాయి పూలే, రాణి రుద్రమదేవి, ఇందిరాగాంధీ, ద్రౌపతిముర్ము వంటి మహిళామణులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. హైకోర్ట్ న్యాయవాది శివరామకృష్ణ, వెంకటేసులు, ఉపాధ్యాయులు గుణవతి, రవి, హనుమంతనాయక్ పాల్గొన్నారు.

హిందూపురం టౌన్: ఏపీటీఎఫ్ జిల్లా మహిళా కార్యవర్గ సభ్యురాలు నాగమణి అధ్యక్షత అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం స్థానిక ఎన్‌జీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎంఈఓలు గంగప్ప, ప్రసన్నలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణంలో మహిళామణుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. సావిత్రి బాయి పూలేను మనం ఆదర్శంగా తీసుకొని దేశ అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కృష్ణవేణి, మలుగూరు పాఠశాల హెచ్ ఎం పద్మావతమ్మ, రంగమ్మ, మహిళ ఉపాధ్యాయులు శంకరమ్మ, శ్రీలత, పద్మజ, లీలావతి, వాణి, జ్యోతి, వీణ, జ్యోతిర్మయి, రాజేశ్వరి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా సంక్షేమానికి పెద్దపీ వేశారని జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క అన్నారు. శుక్రవారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపీడీఓ కార్యాలయంలోని తన చాబర్‌లో ఆమె మాట్లాడారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మహిళల కోసం అనేక కార్యక్రమాలు తీసుకొచ్చిందన్నారు. అమ్మ ఒడితో మొదలుకుని వైఎస్సార్ ఆసరా, చేయూత, ఇళ్ల పట్టాల పంపిణీ, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, వివిధ కార్పొరేషన్లలో మహిళలకు 50 శాతం పదవులు ఇవ్వడం, మహిళలు, బాలికల కోసం దిశా చట్టం, తదితర వాటిని తీసుకొచ్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలు కొనగాలంటే జగన్‌ను వచ్చే ఎన్నికల్లో మహిళలు ఆశీర్వదించాలన్నారు.

గిరిజన జనగర్జన సభ విజయవంతం చేయండి

పుట్టపర్తి అర్బన్: ఈనెల 10 న పుట్టపర్తిలో నిర్వహించ తలపెట్టిన గిరిజన జన గర్జన సభను విజయ వంతం చేయాలని వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు తిరుపాల్‌నాయక్ కోరారు. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గిరిజన జన గర్జన సభకు గిరిజనులు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. వైఎస్సార్‌సీపీ ఎస్టీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి కుల్లాయప్ప నాయక్, జాయింట్ సెక్రటరీ గిరిధర్ నాయక్, గోరంట్ల జెడ్పీటీసీ సభ్యుడు కాలే జయరాం నాయక్, ముదిగుబ్బ సేవేనాయక్, కదిరి రాధాకృష్ణానాయక్, సర్పంచులు సరోజ నాగేనాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు రవినాయక్, నల్లమాడ ఎంపీపీ అంజీనాయక్, ముదిగుబ్బ తిరుపాల్ నాయక్, మాజీ స్టేట్ సెక్రటరీ లక్ష్మానాయక్, వైస్ సర్పంచ్ బాబునాయక్, పెడపల్లి అశ్వర్థ నాయక్ తదితరులు ఉన్నారు.

బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

బత్తలపల్లి: అంతర్రాష్ట్ర జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మౌనిక ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం వెంకటనాయుడు, పీడీ లక్ష్మీనారాయణ తెలిపారు. శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి 14 వరకు బిహార్ రాజధాని పాటాన్లో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా సేవాలాల్ జయంతి

పావగడ: లంబాడీల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు మేగలపాళ్య గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్ర పటాన్ని గ్రామ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం వరకూ ఘనంగా ఊరేగించారు. ఊరేగింపులో తండా మహిళలు జ్యోతులు మోశారు. ఆలయంలో ఉదయం విశేష పూజలు నిర్వహించారు.